కడప-అన్నమయ్య
వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
శనివారం 25 జూలై 2026

## బద్వేల్‌లో శాకాంబరీ దేవిగా దుర్గమ్మ దర్శనం

### అమ్మవారికి ప్రత్యేక పూజలు



బద్వేల్, జూలై 24, ప్రభాతవార్త

ఆషాఢ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా బద్వేల్ లోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు శాకాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. కూరగాయలు, పండ్లు, ధాన్యాలతో విశేషంగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ మాసంలో ప్రతి శుక్రవారం అమ్మవారు ఒక్కో విశిష్ట రూపంలో భక్తులకు దర్శనమిస్తూ వారి కోరికలు తీర్చే తల్లిగా భక్తులు విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో రెండో శుక్రవారం శాకాంబరీ దేవిగా అలంకరించిన దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు ప్రత్యేక అర్చనలు, కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అలాగే బద్వేల్ పోలీస్ స్టేషన్‌లో వెలసిన దుర్గమ్మ అమ్మవారికి కూడా పోలీసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం 7 గంటలకు ఆలయంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## షాదీలు జరగని షాదీకానా .. ఒక్క షాదీ జరిగింటే...ఒట్టు



నిరుపయోగంగా మారిన షాదీమహాల్

నిమ్మనపల్లె, జులై 24 ప్రభాతవార్త :

ముస్లింల కోసం నిర్మించిన షాదీమహాల్ నిరుపయోగంగా మారింది. చుట్టూ ముళ్ళ పొదలు పెరిగాయి. రాత్రిపూట అసాం ఘీక కార్యక్రమాలు జరుగుతున్నాయిని స్థానికులు వాపోతున్నారు. షాదీమహాల్‌కు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకు రావాలని పలువురు అధికారులను కోరిన పట్టించుకోకపోవడంతో మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన నిమ్మనపల్లెలోని తవళం రోడ్డులో ముస్లింలకు సౌకర్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో షాదీమహాల్ నిర్మాణం చేపట్టారు. దాతలు షఫీవుల్లాఖాన్, జాఫర్‌అలీఖాన్, మహబూబ్‌బాషాఖాన్, అన్వర్‌ఖాన్ స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. సర్పంచ్ మల్లప్ప భవనాన్ని పూర్తి చేశారు. పూర్తి అయిన తరువాత మసీదుకమిటీకి అప్పగించారు. నీటి సౌకర్యం లేకపోవడంతో ముస్లిం వివాహలు జరిగేందుకు ముందుకు రాలేదు. తరువాత దీనిని పట్టించుకునేవారు లేరు. దీంతో అందులోని సామాగ్రి కూడా చోరీ గురయ్యాయి. ప్రస్తుతం భవనం చుట్టూ ముళ్ళ పొదలు పెరిగాయి. ఈ షాదీమహాల్‌ను ఉపయోగంలోకి తెచ్చేందుకు అధికారులు, ముస్లిం పెద్దలు చొరవ చూపకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులుకాని స్పందించి ఈ మహాల్‌ను వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

# ముంచుకొస్తున్న ఎల్‌నినో గండం

### -అడుగంటుతున్న భూగర్భ జలాలు -పశువుల మేతకూ గడ్డుకాలమే

చౌడేపల్లి, జూలై 24 ప్రభాతవార్త

**ప్రకృతి ఎప్పుడు ఎలా మారుతుందో ఎలాంటి మార్పుకు గురిచేస్తుందో ఊహించడం కష్టతరమే...మేలో వేసవి వెళ్ళగా రైతులందరూ ఖరీఫ్‌కు సన్నద్ధమవడం సర్వసాధారణం అయితే ఖరీఫ్ సీజన్ చివరికి వచ్చినప్పటికీ ఏరువాక సాగక పోవడంతో కర్షకుల్లో ఆందోళన నెలకొనింది...దేశానికి అన్నం పెట్టే రైతన్న పంటలు పండించక పోతే రాబోయేది గడ్డుకాలమేనా అని అందరూ అనుకొంటున్నారు...వ్యవసాయ రంగం కుదేలైతే అన్నింటికీ ముప్పు వాటిళ్ళే ప్రమాదముంది...దీనంతటికీ మాయదారి ఎల్‌నినోయే కారణమని నిపుణులు పేర్కొంటున్నారు...**

ప్రస్తుతం ప్రపంచ దేశాలతోపాటు మనదేశాన్ని ఎల్‌నినో అనే పర్యావరణ ముప్పు కలవర పెడుతోంది. దీని ప్రభావంతో రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితులు తీవ్రమై గడ్డుకాలం రాబోతోందని వాతావరణ నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడం, బోర్లలో నీరు తగ్గడమే కాకుండా ఎండిపోవడం వంటివి చోటు చేసుకొని ప్రమాదానికి సంకేతాలుగా మారుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన వాతావరణ మార్పుల వల్ల ఏర్పడిన ఉపద్రవానికి శాస్త్రవేత్తలు ఎల్‌నినో అనే నామకరణం చేశారు. ఇదే తరహాలో 1877లో సైతం ఏర్పడిందనీ, అప్పట్లో రైతులు, జంతు, పక్షాదులు సైతం తీవ్ర ఇబ్బందులు పడినట్లు వాతావరణ నిపుణులంటున్నారు. దీనివల్ల తీవ్ర సంక్షోభాన్ని చవిచూసినట్లు చరిత్ర చెబుతోంది. మనందరికీ వ్యవసాయమే ముఖ్య జీవనాధారం. ఎల్‌నినో ప్రభావం నేరుగా రైతన్న నడ్డి విరిచేలా కనిపిస్తోంది. ప్రధాన పంటలైన వరి, వేరుశెనగ వంటి ప్రధాన పంటల సాగుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు మెండుగా వున్నాయి. ఇప్పటికే మండలంలోని పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. పరికిదొన, గడ్డంవారిపల్లి, ఆమినిగుంట, పెద్దకొండామర్రి, పెద్దయల్లకుంట్ల తదితర పంచాయతీల్లో బోరుబావులందు నీరు లేక అధనంగా పైపులు దించుకొంటుండగా మరికొన్ని ఆగిపోయాయని రైతులు వాపోతున్నారు. వర్షాలు సకాలం పడక పోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని వారంటున్నారు. అంతే కాంకుండా పలు చోట్ల పచ్చని చెట్లన్నీ వాడుముఖం పట్టాయి. ముఖ్యంగా యేళ్ళ నాటి చెట్లు వర్షాలు కురవక పోవడంతో తీవ్ర ఎండ తీవ్రతకు ఆకులు ఎండిపోయి ప్రమాద ఘటికలు మోగిస్తున్నాయి. ఇదిలా వుంటే ఎల్‌నినో ప్రభావంతో వర్షాల్లేక పశువులకు మేత కష్టతరమై పాడి పరిశ్రమ ఒక్కసారిగా కుదేలయ్యే ప్రమాదముంది. పరిస్థితి ఇలానే కొనసాగితే అడవి జంతువులు, పక్షులకు సైతం నీరు దొరక్క ఊళ్ళపై పడే సూచనలూ లేకపోలేదు. రాబోయే నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం, ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తం కావాల్సిన అవసరముందని నిపుణులు సూచిస్తున్నారు. ఎల్‌నినో అనేది ప్రకృతి విసిరిసిన సవాలుగా పరిగణించాల్సివుంది. ఇది కేవలం వ్యవసాయ రంగానికే కాదు, పశు, పక్షాదులకు మొత్తం మానవజీవన విధానానికే పరీక్షా సమయంగా శాస్త్రవేత్తలంటున్నారు. సంక్షోభం ముంచుకొస్తున్న వేళ ప్రభుత్వాల ప్రణాళికలు, ప్రజల భాగస్వామ్యం, నీటి పొదుపు మాత్రమే మనల్ని ఈ గండం నుంచి గట్టెంచగలవని వారంటున్నారు. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాలు ఎల్‌నినో పట్ల అప్రమత్తమై నీటి పొదుపు మంత్రాన్ని జపిస్తున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని చెప్పినా మనలో మార్పు రాకుంటే రాబోయేది కరువు కాలమేనని పలువురంటున్నారు.



బోరులోకి అదనంగా దించుతున్న పైపులు, ఎల్‌నినో ప్రభావంతో ఎండుతున్న చెట్లు

## తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం నిధులు

### ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అంతమందికీ రూ.15,000

### తల్లికి వందనంతో విద్యకు బలం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి



పీలేరు జూలై 24 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా తల్లులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న తల్లికి వందనం పథకం నిధులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతా ల్లో జమ కానున్నాయని, ఈ పథకం విద్యార్థుల జీవితంలో బలమైన పునాదిగా నిలుస్తుందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేలమంది విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం పండగ వాతావరణం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన ఈ పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15,000 ఆర్థిక సహాయం అందుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నా అంతమందికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. మొదటి ఏడాది 202526 విద్యా సంవత్సరంలో 67,27,164 మంది విద్యార్థుల కోసం రూ.10,091 కోట్లతో కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసింది. ఇక రెండో ఏడాది 2026 27 విద్యా సంవత్సరానికి 67,47,190 మంది విద్యార్థుల కోసం రూ.10,120.78 కోట్లు కేటాయించి మరోసారి ఈ పథకాన్ని ప్రభుత్వం కొనసాగిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా పీలేరు నియోజకవర్గంలో ప్రతి విద్యార్థికి 15000 చొప్పున వారి ఖాతాల్లో జమవుతుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఆటల పోటీలతో తమ ప్రతిభను కనబరిచారు. దాంతోపాటు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు యూనిఫామ్‌లు కిట్లను అందజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు గొప్ప చదువులు చదువుకుని ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. దేశంలోనే విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఎలాంటి షరతులు లేకుండా పిల్లలను చదివించడమే అర్హతగా రూపొందించిన తల్లికి వందనం పథకం విద్యార్థుల భవిష్యత్తుకు పెద్ద అండగా నిలుస్తుందని, తల్లుల ముఖాల్లో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భార్య గొంతు కోసి హత్య చేసిన భర్త

### పీటీఎం చిన్నతోపులో అమానుష ఘటన



మదనపల్లె క్రైమ్, జూలై 24 ప్రభాతవార్త.

భార్య ప్రవర్తన పై అనుమానంతో కట్టుకున్న భర్తె గొంతు కోసి హత్య చేసిన విషాదకర సంఘటన గురువారం రాత్రి పీటిఎం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పీటీఎం మండలం, రాపూరివాండ్లపల్లె సమీపంలోని చిన్న తోపులో కాపురం ఉంటున్న సురేష్, రమాదేవి (35) దంపతులు వ్యవసాయం కూలి పనులతో పిల్లలను పోషించుకుని జీవనం సాగిస్తున్నారు. భార్య ప్రవర్తన పై సురేష్ అనుమానం పెంచుకున్నాడు. దీనికి తోడు సురేష్ మద్యానికి బానిస అయ్యాడు. గురువారం మద్యం సేవించిన సురేష్ అర్ధరాత్రి సమయంలో కత్తితో రమాదేవి గొంతు కోసి హత్య చేసి అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. శుక్రవారం ఉదయం ఘటన వెలుగులోకి రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేశారు. నిందితుడైన భర్త కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి




ప్రొద్దుటూరు, జూలై 24, ప్రభాతవార్త:

రాష్ట్రంలో విద్యా విధానంపై విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎద్దుల వెంకటసుబ్బమ్మ పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థిని విద్యార్థుల విద్యాభ్యాసంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయం ఉండాలన్న సదుద్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ మరియు ఐటి మంత్రి నారా లోకేష్ మెగా టీచర్స్ అండ్ పేరెంట్స్ ఆత్మీయ సమావేశాలను నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేస్తే విద్యార్థుల ప్రతిభ మరింత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ముఖ్యమని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా రెండో ఏడాది కూడా అర్హత కలిగిన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తూ, పేద విద్యార్థులకు చదువు భారంగా మారకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్ర విద్యాశాఖ ఐటి మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధతో ..మిగతా 2పేజీలో

## అభివృద్ధి పనులపై సమీక్ష

వార్త 4వ పేజీలో

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం అవసరం

### విద్యా వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి



పులివెందుల ,జూలై 24 ప్రభాత వార్త :

కర్నూలు జిల్లా మంత్రాల యం నియోజకవర్గంలోని కోసిగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగాతల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ..మిగతా 2పేజీలో

## తల్లిదండ్రులు విద్యార్థుల విద్యకు భరోసా కోసమే

# తల్లికి వందనం

### దేశంలోనే ఇది ఆదర్శవంతమైన పథకం
### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



మండల టాపరుకు నగదు బహుమతి అందజేస్తున్న జగన్మోహన్ రాజు, శ్రీనివాసరాజు

రాజంపేట, జూలై 24, ప్రభాతవార్త:

చదువుకునే విద్యార్థులతో తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు తల్లికి వందనం కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దేశంలోనే ఇది ఆదర్శవంతమైన పథకమని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు, అన్నారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ఆయన అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల పీటీఎమ్ 4.0 కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజుతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, మెరుగైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి భవిష్యత్తులో రాణించాలని కోరారు. అదే విధంగా విద్యార్థులు బాగా చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పిస్తుందని, పాఠ్యపుస్తకాలు, దుస్తులు తోపాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం రుచికరమైన భోజనాన్ని కూడా అందిస్తున్నామని తెలియజేశారు. తల్లికి వందనం పథకం విద్యార్థులకు ఓ వరం లాంటిదని, ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల కోసం మంచి పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంచి మంచి కంపెనీలు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వం మాదిరిగా ఇంట్లో ఒక్కరికే తల్లికి వందనం ఇవ్వకుండా ఒక ఇంట్లో ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఎంత మంది విద్యార్థులు ఉంటే వారం దరికీ తల్లికి వందనం పథకం కింద 15 వేలు చొప్పున వారి వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలియజేశారు. యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు ..మిగతా 2పేజీలో



## మాజీ ఎమ్మెల్యేని కలిసిన వైసిపి దళిత నాయకులు



పీలేరు జూలై 24 ప్రభాతవార్త:
పీలేరు మాజీ శాసనసభ్యులు గౌరవ చింతల రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన స్టేట్ మరియు జిల్లా ఎస్సీ సెల్ దళిత కార్యవర్గ సభ్యులు అనంతరం ఈ సమావేశంలో చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రములో వైసీపీ పార్టీలో దళితులు కష్టపడి పని చేస్తున్నట్లు దళిత సామాజిక వర్గాన్ని అభినందించారు. మిగిలిన వర్గాలన్నీ ఇలాగే కష్టపడి పని చేస్తే 2029లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలియజేసినారు. వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కల్లూరి జంగయ్య మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని అసంతృప్తితో ఉన్నారని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల ప్రజలను మోసం చేశారని కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డాడు. అలాగే రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి చిన్న ఎల్లప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులందరూ కష్టపడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పనిచేయాలని మనమీద జగన్మోహన్ రెడ్డి పెట్టుకున్న నమ్మకాన్ని మనము నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో. వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి, వైసీపీ రాష్ట్ర సహాయక కార్యదర్శి సదాశివకుమార్ ,రవీంద్ర వెంకటస్వామి , జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున ,సుధాకర ,సీతాపతి, రామకృష్ణ శ్యాముల్ ,భాస్కర, నియోజకవర్గ అధ్యక్షులు మదనపల్లి ప్రసాద్ బాబు తంబళ్లపల్లి వెంకట మోహన్ పీలేరు రాజన్న పుంగనూరు బ్యాంకు రెడ్డప్ప శ్రీకాళహస్తి కృష్ణయ్య మరియు మండల అధ్యక్షులు సహదేవ రఘు రమణ ఎంవి రమణ నాయకులు సందీప్, జగన్ జయన్న సతీష్, శ్రీను ,మూర్తి, రమణ ,అమ్రేష్ శేషు ఎం సహదేవ, హరి, గిరిసూరి పాల్గొన్నారు.

## పీలేరులో విద్యాసంస్థల బంద్ విజయవంతం



పీలేరు, జూలై 24 ప్రభాతవార్త:
అఖిలపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ ఆదేశాల మేరకు, శుక్రవారం పీలేరు పట్టణంలోని పలు విద్యా సంస్థల్లో బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ నాయకత్వం వహించారు. విద్యార్థి సంఘాల పిలుపునకు విద్యార్థులు, యువత విశేషంగా స్పందించ డంతో పలు విద్యాసంస్థలు బంద్‌లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సాయి సంపత్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసిన నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలు అత్యంత ఆందోళనకరమని అన్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని, ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ నాయకులు లోకేష్, అభిరామ్, నగేష్ ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు ప్రేమ్, ఆదిత్య, కార్యకర్తలు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

### పిల్లల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రుల సహకారం అవసరం



కడప జూలై 24 ప్రభాతవార్త:
విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం అని చెన్నూరు మండలం శివాలపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెడ్ టీచర్ బీసీ సుబ్బరాయుడు అన్నారు శుక్రవారం స్థానిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేద విద్యార్థుల అభివృద్ధికి సంక్షేమానికి వేలకోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగా తల్లికి వందనం, ఉచిత మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, బ్యాగులు, తదితర వాటిని సరఫరా చేస్తున్నారని వివరించారు.

# తల్లికి వందనం

మొదటి పేజీ తరువాయి


పాల్గొన్న విద్యార్థులు

తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మధ్య సమన్వయం, పరస్పర భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే మెగా పీటీఎం-4.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సదుపాయాలను నిరంతరం మెరుగుపరుస్తోందని అన్నారు. అలాగే కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే "తల్లికి వందనం" వంటి సంక్షేమ పథకాలతో పాటు విద్యా రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలు అమలు అవుతున్నాయని వివరించారు. అంతకుముందు మండల్ టాపర్ గా నిలిచిన విద్యార్థులను చమర్తి ప్రత్యేకంగా అభినందించి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. అనంతరం భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి చమర్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కొండూరు పరిమిళ, రాజంపేట డీడీఓ శంషుద్దీన్ భాను, ఎంపీడీవో వరప్రసాద్, ఎంఈఓలు నారాయణరావు, సుబ్బరాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు ,సింగల్ విండో చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు, రేనాటి రాఘవేంద్ర, స్కూల్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు, రాయల్, ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అధిక దిగుబడులు సాధించండి

### మండిపల్లి హరితమ్మ

రాయచోటి జులై 24 ప్రభాతవార్త:
ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి మండిపల్లి హరితమ్మ రైతులకు సూచించారు. ఆమె శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం బోనుమల గ్రామంలో నిర్వహించిన జాతీయ ఆహార నూనెల మిషన్ - నూనె గింజలు సామూహిక ప్రదర్శన కేంద్రం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ :నూనె గింజల సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో చిన్నమండెం మండల అధ్యక్షుడు మూగి రెడ్డప్ప, పెద్దిరెడ్డి, బోనుమల గ్రామ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నూనె గింజల ప్రదర్శన కేంద్రాన్ని పరిశీలిస్తున్న మండిపల్లి హరితమ్మ

## వర్షం కోసం ముస్లిం సోదరులు ప్రార్థనలు



మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త :
వర్షం కోసం శుక్రవారం ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. మదనపల్లె రూరల్ మండలం ఈశ్వరమ్మ కాలనీ మాలిక్ పంక్షన్ పంక్షన్‌హాలు సమీపంలోని మస్జిద్-ఏ-ఉమర్ ప్రత్యేక ప్రార్థనల్లో వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి అందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో కరువు ఏర్పడి నీటి ఎద్దడే అవకాశం ఉందన్నారు. అల్లా కృపతో వర్షాలు సంవృద్ధిగా పడాలని ప్రార్థనలు చేయడం జరిగిందన్నారు. వర్షం కోసం ప్రతి ఒక్కరూ ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి అబ్దుల్లా, గుండ్లూరు సాధిక్, న్యాయవాది ఎండి సాకత్‌అలీ, ముస్లిం సోదరులు సలీం, జాఫర్‌హుస్సేన్, ముభాకర్, పక్ర, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై దాడులు హేయమైన చర్య

### కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్

మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త :
నీటి పరీక్షా నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు ప్రశ్నిస్తే విద్యార్థులపై దాడులు చేయడం హేయమైన చర్య అని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు రెడ్డిసాహెబ్ తెలిపారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శరత్‌కుమార్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కార్యదర్శి రెడ్డిచైతన్యల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ విజయవంతంగా జరిగాయి. వీరికి సంఘీభావంగా రెడ్డిసాహెబ్ బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వెంటనే రాజీనామా చేయాలని, విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల విఫలం చెందుతోందన్నారు. నేడు భారత విద్యావ్యవస్థ ఐసియులో ఉన్న పరిస్థితి నెలకొందన్నారు. పరీక్షా విధానంపై విద్యార్థులు పూర్తిగా విశ్వాసం కోల్పోయారన్నారు. విజయవాడలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు పవన్‌తేజ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీవన్‌రాజు, భానుప్రకాష్‌రెడ్డి, వల్లిగేశ్వర్, ఉమాశంకర్‌రెడ్డి, మహమ్మద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల భాగస్వామ్యం ఎంతో కీలకం : గండికోట సుధాకర్



రాయచోటి జులై 24 ప్రభాతవార్త
రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి రూరల్ పరిధిలోని చెన్నా ముక్కపల్లి ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్-టీచర్ మీటింగ్-4.0 కార్యక్రమాన్ని రాయచోటి తెలుగుదేశం పార్టీ మండల రూరల్ అధ్యక్షులు గండికోట సుధాకర్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గండికోట సుధాకర్ మాట్లాడుతూ: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థుల చదువుతో పాటు వారి క్రమశిక్షణ, హాజరు, వ్యక్తిత్వ వికాసంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన యాప్ ద్వారా విద్యార్థుల విద్యా పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని, ప్రతి తల్లిదండ్రి ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్‌లో మెగా పేరెంట్ టీచర్ సమావేశం

### విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం

### తహసీల్దార్ తిరుమల బాబు



బద్వేలు అర్బన్, జూలై 24, ప్రభాతవార్త
పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బద్వేల్‌లో శుక్రవారం మెగా పేరెంట్‌టీచర్స్ సమావేశం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మండల తహసీల్దార్ తిరుమలబాబు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృ ద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరమని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ నాడునేడు నుండి నేటి పీఎం శ్రీ పాఠశాలల వరకు ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక వసతులు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పోకల నరసింహారెడ్డి, కళాశాల ఇన్‌చార్జ్ ఇ. జకరయ్య, ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ ఎ. రామయ్య, స్టాఫ్ సెక్రటరీ జి. భారతి తదితరులు పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి దాదాపు 450 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. అనంతరం వారందరికీ భోజన సదుపాయాలు కల్పించారు. టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఉపాధ్యాయుల భాగస్వామ్యం అవసరం

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతి, సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల చదువు, ప్రవర్తన, ఆరోగ్యం, మానసిక స్థితి, వారి ప్రతిభా సామర్థ్యాలపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సూచించారు. పిల్లల యోగక్షేమాలను తెలుసుకుంటూ, వారు చదువుపై శ్రద్ధ చూపేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అంకితభావంతో పనిచేస్తోందని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు, కోసిగి మండల కన్వీనర్ సురేష్ నాయుడు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన



రామసముద్రం, జులై 24 ప్రభాతవార్త
సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి, సకల ప్రాణులు సుఖశాంతులతో జీవించాలని కోరుతూ ముస్లిం సోదరులందరూ శుక్రవారం రామసముద్రం మండలంలోని చెంబకూరు ఈద్గా మైదానంలో ప్రత్యేక ఇస్తిస్కా (వర్ష ప్రార్థన) నమాజును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అల్లాహ్ కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించి ప్రజలందరినీ, పశుపక్ష్యాదులను, ప్రకృతిని చల్లగా కాపాడాలని ప్రార్థించారు.

## జీఓనెంబర్ 396ను వెంటనే రద్దు చేయాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ



మదనపల్లె, జులై 24 ప్రభాతవార్త :
జీఓనెంబర్ 396ను వెంటనే రద్దు చేసి, రిజిస్ట్రేషన్‌శాఖ సేవల ప్రైవేటీకరణను విరమించుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో జిఓ అమలు పేరుతో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ద్వారా నిర్వహించే విధానాన్ని ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ ప్రజల భూములు, ఇళ్ళు, ఆస్థుల హక్కులకు సంబంధించిన అత్యంత కీలక ప్రభుత్వ శాఖ అని పేర్కొన్నారు. ఈశాఖలో ప్రభుత్వం బాధ్యతలు కల్పించి ప్రైవేటు సంస్థల పాత్రను పెంచే చర్యలు ప్రజా ప్రయోజనాలకు, ప్రభుత్వ వ్యవస్థకు అనుకూలత కాదు అన్నారు. ప్రభుత్వ సేవలను బలోపేతం చేయాలంటే ఖాళీ ఫోస్టులను వెంటనే భర్తీ చేయడం, ఆధునిక సౌకర్యాలుకల్పించడం, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్ళే విదానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు వరం తల్లికి వందనం: మంత్రి మండిపల్లి రంజిత్ రాయల్



రాయచోటి జులై 24 ప్రభాతవార్త:
కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం విద్యార్థుల భవిష్యత్తుకు ఒక వరం లాంటిదని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రంజిత్ రాయల్ పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలోని రాయుడు కాలనీలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రంజిత్ రాయల్ మాట్లాడుతూ రాష్ట్ర యువనేత, గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. అందులో భాగంగానే మన రాయచోటి నియోజకవర్గంలో విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రవాణా మరియు యువజన, క్రీడల సంక్షేమ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. విద్యార్థులు చదువులో ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కేవలం పాఠశాలల్లోనే కాకుండా, ఇళ్ల వద్ద కూడా సరైన పర్యవేక్షణ అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్పులు తెచ్చిన కూటమి ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి



పాఠశాలల్లో ఏర్పాటుచేసిన మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య, పౌష్టికాహారం తో కూడిన మధ్యాహ్న భోజనం, విద్యార్థుల నైపుణ్యాల పెంపు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన తల్లిదండ్రులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ సావిత్రమ్మ, వైవిఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్, తల్లిదండ్రుల సంఘం చైర్మన్ లక్ష్మి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాపురంలో ఘనంగా మెగా పేరెంట్స్ డే



రామాపురం జులై 24 ప్రభాతవార్త :
రామాపురం మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు శుక్రవారం ఘనంగా మెగా పేరెంట్స్ డే వేడుకలుఆయా పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ డే వేడుకలకు పాఠశాల కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి ప్రిన్సిపాల్ శ్యామలాదేవి అధ్యక్షతన వహించగా రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ మానా చంద్రశేఖర్ ఎంపీడీవో జాషువా ఎంఈఓ జయ చంద్రుడు, రామాపురం ఎస్ఐ శివకుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల పరిసర ప్రాంతాలను భోజన వసతులను విద్యార్థులకు అందించే విద్య గురించి ఉపాధ్యాయులకు పలు సందేహాలు సూచనలు ఇచ్చారు. గోపగుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా ఆ గ్రామ టిడిపి నాయకులు ముప్పాల వెంకటరామరాజు పాఠశాల చైర్మన్ నాగేంద్ర లో కలిసి ఆ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే వేడుకలు జరుపుకున్నారు. దీంతోపాటు విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి తల్లికి వందనం పథకం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆయా పాఠశాలల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఆనందోత్సవాలతో పేరెంట్స్ డే వేడుకలు జరుపుకున్నారు.

## మైదుకూరులో అట్టహాసంగా మెగా పీటీఎం కార్యక్రమం



మైదుకూరు, జూలై 24, ప్రభాతవార్త :
మైదుకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రామోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం తల్లికి వందనం వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి విద్యాభివృద్ధికి అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా లాంగ్ జంప్‌లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన ఐఈడీ విద్యార్థి ఎన్. భద్రను మెడల్, ప్రశంసాపత్రం, నగదు పారితోషికంతో ఘనంగా సత్కరించి అభినందించారు. అలాగే విద్యార్థిని ప్రతిభను వెలికితీసిన ప్రత్యేక విద్య ఉపాధ్యాయురాలు ఎస్. సునీతను మున్సిపల్ కమిషనర్, పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఈడీ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ ఆవుల శ్రీనివాసులు, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసి) చైర్మన్ శివశంకర్, సీనియర్ ఉపాధ్యాయులు రాముడు, పద్మజ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పోటీల్లో విజేతలైన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు.

## పాఠశాలల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



కురబలకోట జులై 24 ప్రభాతవార్త
ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధికి స్కూల్ కమిటీలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో గంగయ్య, ఎంఈఓ ద్వారకానాథ్‌లు అన్నారు. శుక్రవారం శుక్రవారం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హైస్కూల్లో, కస్తూరిబా మోడల్ స్కూల్‌లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో గంగయ్య, ఎంఈఓ ద్వారకానాథ్, ఎంఈఓ 2 శ్రీనివాసులు, టిడిపి నాయకులు సురేంద్ర యాదవ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలు చదివి విద్యార్థులందరికీ వర్తింపజేసిందని తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రుల, దాతల సహకారం మరువలేనిదన్నారు. ప్రభుత్వ పాఠశాలలు గుర్తింపు రావాలంటే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు టీచర్ల చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల కమిటీ చైర్మన్ హెచ్‌ఎంలు టీచర్లు పాల్గొన్నారు.

## మన్యంవారిపల్లె వాసికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



బద్వేల్ అర్బన్, జూలై 24, ప్రభాత వార్త
అట్లూరు మండలం మన్యంవారిపల్లె గ్రామానికి చెందిన ఉప్పతి శంకర్ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.73,492 విలువైన చెక్కును బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ



పీలేరు జూలై 24 ప్రభాతవార్త:
ఆర్టిసి నల్లగుట్టలో ఉన్న ఎంపీపీ స్కూల్ నందు తల్లికి వందనం కార్యక్రమంలో ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యార్థినుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ యువ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు ప్రతి విద్యార్థి ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి బిడ్డ చదువుకోవాలని వారి చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా తల్లిదండ్రులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రతి సంవత్సరం తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది విద్యార్థులు చదువుకుంటున్న ప్రతి ఒక్కరికి 13 వేల రూపాయలు ఆర్థిక సహాయం యూనిఫామ్, షూ, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలతో ఆంధ్రప్రదేశ్ విద్య వ్యవస్థను వినూత్నంగా తయారు చేస్తున్న నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ప్రతి విద్యార్థి ని ప్రభుత్వ పాఠశాలలో చదువు కోవాలని కోరుతూ మీడియా కోఆర్డినేటర్, పోలిశెట్టిసురేంద్ర, హెడ్మాస్టర్ శశి, తదితర ఉపాధ్యాయ బృందం ఆలయ చైర్మన్ రామకృష్ణారెడ్డి, రెడ్డి, వెంకటరమణారెడ్డి, యువ నాయకులు రెడ్డి ముని, ఆర్టీసీ నల్లగుట్ట తెలుగుదేశం నాయకులు క్రాంతి, శ్రీనాథ్, రమాదేవి, చంద్రలేఖ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చేపల చెరువు తనిఖీ చేసిన వైద్యాధికారి, సిబ్బంది.



బద్వేల్, జూలై 24 ప్రభాతవార్త:
బద్వేల్ మండలం చింతలచెరువు పరిధిలోని శంకరాపురం చేపల చెరువు వలన దుర్వాసన వలన ఆరోగ్యం పాడవుతుంది గ్రామస్తులు జిల్లా వైద్యం మరియు ఆరోగ్యశాఖ అధికారి గారికి ఫిర్యాదు చేయడమైనది, ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, సిబ్బంది శంకరాపురం గ్రామము మరియు చేపల చెరువుల యొక్క ప్రాంతాన్ని సందర్శించడమైనది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజేష్ కుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు పెరిగే ప్రాంతము నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఈ చేపల చెరువు లో నిర్జీవ శరీర భాగాలను వేయడం కానీ నీటి కలుస్తాం చేయడం ప్రజారోగ్యానికి హాని కలిగించడం వలన తగిన చర్యలు తీసుకొనుబడున ని పేర్కొనడమైనది. శంకరాపురం గ్రామం ఫ్రైడేఫ్రై డే కార్యక్రమంలో భాగంగా బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులైనటువంటి డెంగు మలేరియా చికెన్ గున్యా వ్యాధుల పైన ప్రజలకు అవగాహన కల్పించడం అయినది అదేవిధంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను గురించి మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఆరోగ్య విద్య ద్వారా ప్రజలకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు చింతలచెరువు విలేజ్ హెల్త్ క్లినిక్ స్టాఫ్ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది అఖిబాను, గంగాభవాని, ఆశ కార్యకర్తలు బాలరాణి, రాజమ్మ పాల్గొనడం అయినది.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### మండల విద్యాశాఖ అధికారి పిల్లి నాగరాజు



గాలివీడు. జూలై 24. ప్రభాతవార్త.
విద్యార్థుల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మండల విద్యాశాఖ అధికారి పిల్లి నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర, కస్తూరిబా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పిటియం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అత్యంత ముఖ్యమైన పథకాలలో తల్లికి వందనం అత్యంత ముఖ్యమైన పథ కమని తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులకు వారి విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తల్లికి వందనం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. విద్యార్థుల పైన నిరంతరం నిఘా ఉంచాలని వారు ఏమి చేస్తుండేది ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు తెలుసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కే.జీ.బి.వి. పాఠశాలలో టి.డి. పి.మండల ప్రధాన కార్యదర్శి కశిరెడ్డి వెంకటశివారెడ్డి పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో వచ్చిన విద్యార్థినులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

### పాఠశాల బలోపేతంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం

### రాష్ట్ర పాలఏకిరి కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు



సంబేపల్లి జులై 24 ప్రభాతవార్త
పాఠశాల బలోపేతంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరమని రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు తెలియజేశారు. శుక్రవారం సంబేపల్లి మోడల్ పాఠశాల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన పిఎంసి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ప్రధానోపాధ్యాయుడు దిలీప్ కుమార్ అధ్యక్షతన ఎస్సై రవికుమార్ మండల విద్యాశాఖ అధికారి-1 రమాదేవి, మండల గ్రామ, వార్డు సచివాలయాల అధికారి నందకిషోర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు శెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు గుది వెంకటేశ్వర్లు అధ్యక్షతన ముఖ్యఅతిథిగా మాజీ డిసిసిబి డైరెక్టర్ మల్లు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు శెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదవ తరగతిలో 500 మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 2000 చొప్పున మల్లు విష్ణువర్ధన్ రెడ్డి అందించారు ఎస్జీటీ ఉపాధ్యాయుడు వై రాజారెడ్డి ఒక్కొక్కరికి 1000 రూపాయలు చొప్పున ముగ్గురు విద్యార్థులకు నగదును అందజేశారు, మోటకట్ల వంగిమళ్ళవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంబేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు వంగిమల శివప్రసాద్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును పెంపొందించేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల కృషి ఉండాలని తెలియజేశారు పండుగ వాతావరణంలో తల్లికి వందనం నగదు జమ విషయంపై తెలియజేశారు.

ENDOWMENTS DEPARTMENT
SRI ANJANEYA SWAMY TEMPLE
Araveedu(V), Galiveedu (M), Annamayya District
e-Procurement Tender
NIT.NO. P/COE/988/2025Dt:18.08.2025
E-Tenders are invited through the e-Procurement portal for Reconstruction of Temple. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.
V.Devadas, Executive Officer Cell: 9966277392

## కేంద్ర మంత్రి రాజీనామా చేసేవరకు
# పోరాటం కొనసాగిస్తాం



వేంపల్లె జూలై 24 ప్రభాతవార్త

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.చంద్రశేఖర్ వెల్లడించారు. శుక్రవారం విద్యార్థి సంఘాల పిలుపు మేరకు విద్యా సంస్థల బంద్ కు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం స్పందించక పోవడం అత్యంత దురదృష్టకర విషయమన్నారు. చర్చలకు ఆహ్వానించాల్సిన కేంద్ర ప్రభుత్వం, పోలీసులతో లాఠీ ఝుళిపించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గుచేటన్నారు. విద్యను హక్కుగా కాకుండా కార్పొరేట్ వ్యాపారంగా మార్చిన విధానాల వల్లే నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ, కుంభకోణాలకు మూల కారణమన్నారు. ప్రశ్న పత్రాల లీకేజీ లకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఢిల్లీ పోలీసుల దుశ్చర్యకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి రాములు, ఏఐటియూసి కార్యదర్శి బ్రహ్మం, చాంద్ బాషా, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాన్ని అణచివేయడం సిగ్గుచేటు




బంద్‌లో వామపక్షాల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు

రాజంపేట, జూలై 24 ప్రభాతవార్త

విద్యార్థి ఉద్యమాన్ని అణిచివేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని, ప్రశ్నాపత్రాల లీకు కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని వామపక్షాల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం రాజంపేట బైపాస్ సర్కిల్ వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల నిరసనకు మద్దతు గా సీపీఎం, సిపిఐ, ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేసి విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా విద్యార్థి సంఘాలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా కార్యదర్శి చిట్వేల్ రవికుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర, యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ,ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వేణు,భాష, మోలాలి, జాతి, కిషోర్, రమేష్ సిపిఐ నాయకులు రమణ, సురేష్, మల్లీ , పిడియస్ యూ నాయకులు విష్ణువర్ధన్, సిద్దేశ్వర్ మదన్ నారాయణ, యుగేందర్, శశి కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం కార్యక్రమం



సిద్ధవటం, జూలై 24 ప్రభాతవార్త

సిద్ధవటం బెటాలియన్ ఆవరణలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పీటీఎం తల్లికి వందనం కార్యక్రమంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బాలిశెట్టి హరిప్రసాద్,రాష్ట్రపంచాయతీ రాజ్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలిశెట్టి హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, నడవడికను సమీక్షించడంలో పీటీఎం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల చదువుకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని, ఆ నిధులను పిల్లల విద్యాభివృద్ధికే వినియోగించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏ. కృష్ణ, రాజంపేట అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ బండి హరి, డిప్యూటీ ఎంపిడిఓ మెహతాబ్ యాస్మిన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బడి బాటలో బంధాలు..
## విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు



చౌడేపల్లి జూలై 24 ప్రభాతవార్త

విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో రానిస్తే నవ సమాజాన్ని నిర్మించవచ్చునన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి.టి.ఎం 4.0 కార్యక్రమం మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలలోనూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్నత పాఠశాల అప్పినేపల్లి కోటూరు ప్రాథమిక పాఠశాల తదితర పాఠశాలల్లో కార్యక్రమం విజయవంతంగా జరిగింది తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం గురించి పలువురు ప్రసంగిస్తూ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న పలు విప్లవాత్మక పథకాలను రూపొందించాలన్నారు. అప్పినేపల్లి పాఠశాలలో దాతలచే ఏర్పాటు చేసిన మంచినీటి పైప్ లైన్ ను ప్రారంభించారు దాతలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం హాజరైన తల్లిదండ్రులందరికీ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద రుచికరమైన భోజన వసతి కల్పించారు. ఎంపీడీవో లీలా మాధవి ప్రిన్సిపాల్ జయప్రకాష్ ఎంఈఓలు కేశవరెడ్డి తిరుమలమ్మ ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్‌లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా 36వ ఆరాధన మహోత్సవం

ప్రొద్దుటూరు క్రైం, జులై 24, ప్రభాతవార్త:



మండలంలోని ఉప్పరపల్లి శ్రీ సద్గురు సమర్థ నారాయణ ఆశ్రమం మరియు గోశాలలో శ్రీ సద్గురు సమర్థ నారాయణ మహారాజుల వారి 36వ ఆరాధన మహోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ మహా చండీహోమం మరియు 4 రోజులుగా నిర్వహిస్తున్న ఆవాహిత హోమాలు మహా పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు. కలశ ఉద్వాసన చేసి భక్తులందరికీ తీర్థ, రక్ష ప్రసాదాలు అందజేశారు. భక్తాదులందరూ అధిక సంఖ్యలో అన్ని పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సామాజిక వివక్షపై పోరాడిన ధీరుడు గుర్రం జాషువా




పీలేరు జూలై 24 ప్రభాతవార్త:

సాహిత్య రత్న మహాకవి గుర్రం జాషువా వర్ధంతి కార్యక్రమాన్ని పీలేరు పట్టణంలోని స్థానిక భారతీయ అంబేద్కర్ సేన కార్యాలయంలో బాస్ నాయకులు గుండ్లూరి రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు హాజరై గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ గుర్రం జాషువా నాడు సమాజంలో ఉన్న అంటరానితనం, కుల వివక్ష మరియు సామాజిక రుగ్మతలపై తన అక్షరాలనే ఆయుధాలుగా చేసుకుని పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు గుండ్లూరి రవీంద్ర, పల్లె పోగు హరినాధ, ముల్లంగి గురవయ్య, శివకుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలి



మదనపల్లె క్రైం, జూలై 24 ప్రభాతవార్త.

దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నీట్ ప్రవేశ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీకి పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జేఏసీ డిమాండ్ చేసింది. శుక్రవారం మదనపల్లెలోని ఇందిరా నగర్ సర్కిల్ వద్ద ఏపీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు వి. ఉత్తన్న ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి కష్టపడి చదివిన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో పేపర్ మాఫియా చలగాటమాడుతోందని మండిపడ్డారు. న్యాయం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, విద్యార్థి సంఘాలపై ఢిల్లీలో లాఠీఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సీబీఐ విచారణ ద్వారా లీకేజీకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, భవిష్యత్తులో పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ జిల్లా కార్యదర్శి తలారి రాజా, నరసింహులు, రంజిత్, వెంకటేష్, కార్తీక్, జితేంద్ర, ప్రదీప్, విగ్నేష్, నితీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం




ఒంటిమిట్ట జూలై 24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఒంటిమిట్ట జిల్లా పరిషత్ పాఠశాలలోని ఉపాధ్యాయులు శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, మెడికల్ డాక్టర్ భావన, డిప్యూటీ తాసిల్దార్ అంజన గౌరీ, ఎంపీడీవో సుజాత రావడం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎంతో మంది చిన్నారులు ఉన్నత పదవుల్లో ఉన్నారని కావున విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు బోధించే పాఠాలను క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతశిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంపల్లి కళాశాలలో ఘనంగా పేరెంట్ టీచర్స్ డే



పీలేరు కేవ్ పల్లి జూలై 24 ప్రభాతవార్త:

కెవి పల్లి మండలం లోని గ్యారంపల్లి ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ డే 4.0 సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారని ప్రిన్సిపాల్ చెన్నకేశవులు తెలియచేశారు. పేరెంట్స్ అందరికీ అధ్యాపక బృందం పుష్పగుచ్చాలతో ఘనస్వాగతం పలికారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ రెడ్డప్ప ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు బాగా చదివి అనేక సైనిస్టార్లు కళాశాలకు తీసుకురావాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ ధనరాజు, డిప్యూటీ వార్డెన్ అన్నపూర్ణ,అధ్యాపకులు తనూజ, కల్పన, దుర్గా దేవి,దిల్షాద్, హరి, మస్తాన్ వలి, కొండయ్య, షకీల్ అహమ్మద్, సయ్యద్ భాష,శివయ్య, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, ఆరోగ్య సూపర్వైజర్ అజావలి మొదలగువారు హాజరై తల్లిదండ్రులకు వివిధ చక్కని ఆటల పోటీలు, విద్యార్థులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మరియు పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించి బహుమతులు అందచేశారు.

## మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం

ప్రొద్దుటూరు అర్బన్, జులై 24, ప్రభాత వార్త

ప్రొద్దుటూరు పట్టణం 33వ వార్డులోని ఊటుకూరు వీరయ్య బాలుర పాఠశాలలో శుక్రవారం హెడ్మాస్టర్ అమర్నాథరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ అలీ భాష ఆధ్వర్యంలో "తల్లిదండ్రులుఉపాధ్యాయులు" ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ శివజ్యోతి మాట్లాడుతూ స్కూల్ విద్యార్థుల చదువు పట్ల తండ్రి కంటే ముఖ్యంగా తల్లి పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. ఎందుకంటే తండ్రి కుటుంబ పోషనలో తల మునకలు అయినప్పుడు తల్లి మాత్రమే పూర్తి బాధ్యత తీసుకుంటే పిల్లలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు. టీఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదివే ఆయుధం అని ముఖ్యంగా పేద విద్యార్థులు చదువు పట్ల పూర్తి శ్రద్ధ చూపి ఉన్నత స్థానాన్ని చేరుకుంటే అమ్మానాన్నలకు మంచి పేరు వస్తుందన్నారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ ఉటుకూరు వీరయ్య 1970వ సంవత్సరంలో దానంగా పాఠ శాలకు స్థలాన్ని ఇచ్చారన్నారు. రోజీ వెల్ఫేర్ సొసైటీ వారు విద్యార్థులకు భోజన ప్లేట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్



వేంపల్లె జూలై 24 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, కళాశాలకు, అధ్యాపకులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశం లోవేముల టీడీపీ సీనియర్ నాయకులు శేష రెడ్డి అన్నారు. శుక్రవారం ఆ కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ దక్షిణా మూర్తి ఆధ్యారం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువుల ద్వారా ఉన్నతమైన, స్థిరమైన స్థానాన్ని సంపాదించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించడంలో పాటు విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన వాటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన ఉన్నత విద్య అందిస్తున్నట్లు తెలిపారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే అధ్యాపకుల బోధనలను చక్కగా ఉపయోగించుకొని తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం




పులివెందుల, జూలై 24 ప్రభాతవార్త :

నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను రద్దు చేసి పారదర్శకమైన జాతీయ పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల బంద్ పులివెందులలో విజయవంతమైంది. బంద్‌కు సిపిఐ, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించగా, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్పీ నాయకులు, విద్యార్థులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా పరీక్షా వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్పీ, సిపిఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం




ప్రొద్దుటూరు అర్బన్ జూలై 24 ప్రభాతవార్త

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్, విద్యా వ్యవస్థలో జరిగిన అవకతవకలు మరియు విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని ఎంపీజే, జెఐహెచ్, ఐవైయం, సియో సంస్థలు ఖండించాయి. ఈ సంఘటనను నిరసిస్తూ ఈ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బందుకు పలు సంస్థలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు శివాలయం సెంటర్‌లో నిరసన కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ, దేశంలో పోటీ పరీక్షలపై విద్యార్థులు, తల్లిదండ్రులు నమ్మకం కోల్పోయే పరిస్థితులు ఏర్పడటం అత్యంత ఆందోళనకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, పట్టణ అధ్యక్షుడు హుషన్ బాష, కార్యదర్శి మమ్మద్ రఫీ, జమాత్ ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ఎస్ మోహిద్దిన్,పట్టణ అధ్యక్షులు షఫీవుల్లా, కార్యదర్శి రహమతుల్లా, ఐవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేపారి షఫీ, పట్టణ అధ్యక్షులు జబివుల్లా, ఎస్ఐఓ రాష్ట్ర కార్యదర్శి ఆదిల్ ఉమ్రి,పట్టణ అధ్యక్షుడు రోషన్ జమీర్, కార్యదర్శి ఇజాజ్ పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ రాజీనామా చేయాలి..




బ్రహ్మంగారిమఠం జూలై 24 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా బంద్ కు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు బ్రహ్మంగారి మఠంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అరవింద్ లు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా చేపట్టిన బంద్‌కు అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ తమ విద్యాసంస్థలను మూసివేయడం అభినందనీయమన్నారు. అయితే ప్రభుత్వ విద్యాసంస్థల వద్ద పోలీసులను మోహరించి బంద్‌ను అడ్డుకునే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా చేపట్టిన నిరసనలను అణచివేయడం తగదని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనకు రాజకీయ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని విద్యార్థి, యువజన సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దేవకుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు సోమిరెడ్డిపల్లి ఓబులేసు, విజయ భాస్కర్, సందీప్, తిప్పన రాజా, ప్రభాస్, రమేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

ప్రొద్దుటూరు అర్బన్ జూలై 24 ప్రభాతవార్త



పట్టణం మొడంపల్లి ఉర్దూ హైస్కూల్లో శుక్రవారం "తల్లిదండ్రులు ఉపాధ్యాయులు" ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ విఎస్ ముక్తియార్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకుని మంచి మార్కులు తీసుకుని ఉన్నత చదువులు చదివి మన స్కూల్ కి మన ఊరికి మంచి పేరు తేవాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు. తల్లికి వందనం మరియు డ్రస్సులు మధ్యాహ్న భోజన పథకం అన్ని సౌకర్యాలు ఉన్నప్పుడు బాగా చదివి మంచి ఫలితాలను సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డా అయూబ్ ఖాన్,ప్రధానోపాధ్యాయులు మనోహర్,విద్యా కమిటీ చైర్మన్ లాల్ బాషా,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖలీల్, విశ్రాంత ఉపాధ్యాయులు గౌస్ లాజం,సాదిక్,మార్కెట్ ఖాదర్ వలీ, ఉపాధ్యాయులు,విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వనిపెంటలో బీఎల్‌వోలకు ఘన సన్మానం.

మైదుకూరు, జూలై 24, ప్రభాతవార్త:



వనిపెంట సచివాలయం పరిధిలోని నాలుగు పోలింగ్ బూతులకు సంబంధించి ఎస్ఐఆర్ నోటీసుల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన బూత్ లెవల్ అధికారులను (బీఎల్‌వోలు) వనిపెంట టీడీపీ ఇన్‌చార్జ్ ఫరీద్ భాయ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు విధులను సమర్థవంతంగా నిర్వహించి ప్రక్రియను పూర్తి చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. అనంతరం వారికి శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, కరిముల్లా యూనిట్ ఇన్‌చార్జ్, హైస్కూల్ మాజీ కమిటీ చైర్మన్ మస్తాన్వలి, సుహేల్, ఖలీల్, కమలి, మన్సూర్, అబ్దుల్లా, రిజ్వాన్ పాల్గొన్నారు.

## తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు స్టాపింగ్ కల్పించాలి

పులివెందుల, జూలై 24 ప్రభాతవార్త :

ముద్దనూరు, కమలాపురం రైల్వే స్టేషన్లలో తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలుకు స్టాపింగ్ కల్పించాలని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి కోరారు. ఈ మేరకు సౌత్ కోస్టల్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్‌తో ఎంపీ ఫోన్‌లో మాట్లాడి, ఆయా ప్రాంతాల ప్రజల అవసరాలు, దీర్ఘకాలిక డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రైలు నిలుపుదల కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ముద్దనూరు, కమలాపురం మండలాలతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు తరచూ రైలు నిలుపుదల కోసం తనను కలిసి విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు ఈ రెండు స్టేషన్లలో స్టాపింగ్ కల్పిస్తే ఆయా మండలాల ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు.

## విద్యాధరి పాఠశాలలో ఘనంగా ఫ్రూట్స్ డే

పులివెందుల, జూలై 24, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ విద్యాధరి పాఠశాలలో శుక్రవారం ఫ్రూట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ రకాల పండ్ల వేషధారణలతో ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చారు. పండ్ల ప్రాధాన్యత, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల సీఈఓ భాను ప్రకాష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చిన్నారులు జంక్‌ఫుడ్‌కు అలవాటు పడుతున్నారని అన్నారు. చిన్నారులు ప్రతిరోజూ పండ్లను ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. పండ్లలో ఉండే పోషకాలు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని చెప్పారు. చిన్నారులు పండ్ల వేషధారణలతో నిర్వహించిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో

దువ్వూరు, జూలై 24, ప్రభాతవార్త:

దువ్వూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శుక్రవారం జవహర్ బాబు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సుబ్బారెడ్డిని కడప జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో చిన్నమొండెంలో పనిచేస్తున్న జవహర్ బాబును ప్రభుత్వం దువ్వూరు ఎంపీడీవో గా నియమించింది. ఆయన శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మండల పరిషత్ కార్యాలయం ద్వారా జరిగే పనులను త్వరితగతినా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఆయనను కలిశారు.

## బాగా చదివి ఉన్నత స్థానాన్ని సాధించాలి



దువ్వూరు, జూలై 24, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని సాధించాలని ఉపాధి హామీ పీడీ, నియోజికవర్గం ప్రత్యేక అధికారి ఆదిశేషారెడ్డి అన్నారు. శుక్రవారం దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 2వ సారి తల్లికి వందనం పథకానికి సంబంధించిన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులలో పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులు తమకు అవసరమైన వాటిని కొనుగోలు చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లవాని చదువుల గురించి ప్రతి రోజు ఇంటి వద్ద ఆలోచించి వారికి చదువు వచ్చే విధంగా చూడవలసిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం విద్య కొరకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, ప్రతి ఏడాది 13 వేల రూపాయలు తల్లికి వందనం అలాగే పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం అందిస్తుందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. సమావేశం అనంతరం అక్కడే ఉన్నా స్మార్ట్ కిచెన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హిదాయతుల్లా, ఎంపిడిఓ లు జవహర్ బాబు, సుబ్బారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి
## తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం: ఆర్డీఓ

బద్వేలు, జూలై 24, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని బద్వేల్ డివిజన్ ఆర్డీఓ ఎ. చంద్రమోహన్ పేర్కొన్నారు. పోరుమామిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై నాణ్యమైన విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందుతున్న విద్యా సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల పెంపు తదితర అంశాలపై తల్లిదండ్రులతో ఆర్డీఓ చర్చించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పాఠశాలలు, తల్లిదండ్రులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల తహసీల్దార్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఓబులేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.



# చదువుల్లో రాణించి ప్రఖ్యాతలు సాధించాలి

**వేంపల్లె జూలై 24 ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, కళాశాలకు, అధ్యాపకుల కు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి అన్నారు. శుక్రవారం ఆ కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువుల ద్వారా ఉన్నతమైన, స్థిరమైన స్థానాన్ని సంపాదించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించడంలో పాటు విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన వాటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన ఉన్నత విద్య అందిస్తున్నట్లు తెలిపారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే అధ్యాపకుల బోధనలను చక్కగా ఉపయోగించుకొని తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా, టిడిపి




కన్వీనర్ రామమునిరెడ్డి, ఎంహెచ్ పిఎస్ అధ్యక్షుడుమహబూబ్ షాదీ ఖానా మాజి చైర్మన్ శక్షా,బాషా తదితర అధ్యాపకులు,భాస్కర్ నాయక్, షరీఫ్, ఫైరోజ్ ఖాన్, ఫక్రుద్దీన్, బాషా, ఖలీలుల్లాహ్, షఫీఉల్లాహ్, ఇర్ఫాన్, సలీం, నూర్, తదితరులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష

**బద్వేలు అర్బన్, జూలై 24, ప్రభాతవార్త**



పురపాలక సంఘంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మున్సిపల్ సేవలపై సమీక్ష సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి బద్వేల్ ఆర్డీవో, పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు. కడప డీసీసీబీ బ్యాంకు చైర్మన్, బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ఎం.కృష్ణ, డీఈఈ సుమన్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ బాలం హరనాథ్, ఆర్ఓ గంగిరెడ్డి, ఆర్ఐ రఘునాథ రెడ్డి, మణికంఠ, బాబు, కిషోర్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ జి.రమణయ్య, వివిధ విభాగాల సెక్షన్ హెడ్‌లు, మున్సిపల్ సిబ్బంది, మేప్మా సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



**ముద్దనూరు, జూలై 24 (ప్రభాతవార్త):**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ బూచుపల్లి పుల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పేద విద్యార్థుల తల్లిదండ్రులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మొదటి బహుమతిగా రూ.7,000, రెండో బహుమతిగా రూ.5,000, మూడో బహుమతిగా రూ.3,000 చొప్పున అందించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓబులేసు పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల గురించి డాక్టర్ బూచుపల్లి పుల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన సుమారు రూ.50 వేల విలువైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయిస్తానని ప్రకటించారు. దాతృత్వంతో విద్యార్థుల అభివృద్ధికి సహకరించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ బూచుపల్లి పుల్లారెడ్డికి ప్రధానోపాధ్యాయుడు ఓబులేసు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాధాకృష్ణ వేణి, ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండల పరిషత్ ఆదర్శప్రాథమిక పాఠశాల నందు మెగా శిగిలీ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం PS hm సమీర్ హుస్సేన్ అద్వర్యం లో ఉదయం స్వాగతం తో ప్రారంభం అయినది అనంతరం తల్లికి వందనం



పిల్లల అభివృద్ధి పాఠశాల నిర్మాణం గురించి వివరించారు శీలీది చైర్మన్ ఉపాధ్యాయులు నాగపార్వతి శారద లక్ష్మీ నరసయ్య బాల వెంకటేశ్వర్లు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేసారు

## పశువుల బాలుడికి ప్రత్యేక పూజలు



**రాజుపాలెం, జూలై 24, ప్రభాతవార్త.**

వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతన్నకు పాడి పంట రెండు కళ్ళులాంటివి, రైతన్న ఇంట పాడి పశువులకు ప్రత్యేక స్థానము ప్రత్యేక అనుబంధము ఉందని చెప్పవచ్చు. మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో శుక్రవారం రైతులు గ్రామ శివారులోని పంట పొలాల్లో పశువులు మేతమేయు ప్రదేశంలో వేప చెట్టు ను ప్రత్యేక అలంకరణతో పూజించి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి, పూజించిన నైవేద్యంనుపాడిపశువులకు తినిపించి పాడి పశువులు బాగా అభివృద్ధి చెందాలని రైతులు ప్రార్థించారు. అనంతరం రైతులందరూ వనభోజన కార్యక్రమం నిర్వహించుకుని సంబరాలు జరుపుకున్నారు. పంట సాగుకు వర్షాలు కురవకపోవడంతో సాగు ఆలస్యం అవుతున్నదని వరణదేవునికి పూజలు నిర్వహించి సమృద్ధిగా వర్షం కురువాలని ప్రార్థించారు.

# పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుల విరాళాలు

**పీలేరు జూలై 24 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని కలికిరి మండలం కలికిరి ఇందిరమ్మ కాలనీలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (మెగా పీటీఎం4.0) విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, అభ్యాస ఫలితాలు, పాఠశాల అభివృద్ధి, తల్లిదండ్రుల భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు తమ వంతు సహకారాన్ని అందించారు. అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు వి.గంగరాజు రూ.5 వేల నగదు విరాళాన్ని, ఎన్. మధుసూదన్ రెడ్డి రూ.2 వేల నగదు విరాళాన్ని అందజేశారు. పి. ఖాదరవల్లి రూ.1,000 విలువైన క్రీడా సామగ్రి, నోట్‌బుక్స్, స్టేషనరీ వస్తువులను పాఠశాలకు అందించారు. వారి సేవాభావాన్ని ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మెగా పీటీఎం ద్వారా తల్లిదండ్రులు పిల్లల విద్యా ప్రగతిని ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభిస్తోందని చెప్పారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, విశ్రాంత ఉపాధ్యాయులు రమేష్ బాబు, స్థానిక నాయకుడు అగస్త్యేశ్వర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పీటీఎం కార్యక్రమం విద్యార్థుల విద్యా నాణ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ వహిస్తూ పాఠశాల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా అందించిన విరాళాలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం తల్లిదండ్రులతో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, అభ్యాస సామర్థ్యాలపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా చర్చించి, మెరుగైన ఫలితాల సాధనకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షబానా, సుజాత, లక్ష్మీదేవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యకు పెద్దపీట



**మదనపల్లె క్రైం, జూలై 24 ప్రభాతవార్త.**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని మదనపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు షాజహాన్ బాషా అన్నారు. శుక్రవారం మదనపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, మున్సిపల్ హై స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైనదని స్పష్టం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, మెరుగైన విద్యా ప్రమాణాల పెంపునకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటువంటి పేరెంట్‌టీచర్ మీటింగ్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల చదువు, ప్రవర్తన మరియు వారి ప్రగతిపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ముఖాముఖి చర్చించుకునేందుకు మంచి వేదిక లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, రాజేంద్రప్రసాద్, షాజహాన్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి




**ఎడ్యుకేషన్, జూలై 24 ప్రభాతవార్త :**

నీట్ పేపర్ లీకేజీ ఘటనతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ పీడీఎస్‌యూ పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌కు కడప నగరంలో విశేష స్పందన లభించింది. పీడీఎస్‌యూ నాయకులు నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలలను సందర్శించి బంద్‌కు మద్దతు కోరగా, అనేక విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులు బంద్‌కు సంఘీభావం తెలియజేసినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంకన్న మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ ఘటన దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో తీవ్ర అనుమానాలు కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు మనోజ్, దుర్గేష్, ఖాసీం, ఉపేంద్ర, మహేష్, గణేశ్, మహబూబ్ పీరా, అభినయ్, బాబా ఫక్రుద్దీన్, సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, ఓబులేష్, కొండయ్య, శంషాద్ వలి, సురేంద్ర, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**ఒంటిమిట్ట జూలై 24 ప్రభాతవార్త**

ఉపాధ్యాయుల,వి ద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ వేదికలో భాగంగా ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలోని ఉపాధ్యాయులు శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆహ్వానితులయ్యారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సమావేశంలో మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఫోక్సో చట్టంపై విద్యార్థులు తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ మోసాలు, నకిలీ లింకులు ఎక్కువ అయ్యాయని ఓటీపీలు, బ్యాంకు వివరాలని గోప్యంగా ఉంచుకోవాలని ఎవ్వరికీ తెలియపరచరాదన్నారు. సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించుకోవాలని తెలియజేశారు. ప్రధానంగా ఫోక్సో చట్టంపై వివరిస్తూ పిల్లల పైన లైంగిక వేధింపులు, అసభ్య ప్రవర్తన, ఆన్లైన్ వేధింపులు చట్టరీత్యా నేరమన్నారు. శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. అటువంటి సంఘటనలు విద్యార్థులకు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు కానీ ,ఉపాధ్యాయులకు కానీ , పోలీసు వారికి కానీ సమాచారం అందించాలని పిల్లల యోగక్షేమాలు ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలన్నారు. విద్యార్థులు అనుక్షణం చదువుపై దృష్టి పెట్టాలని బాగా చదువుకోవాలని ఉన్నత స్థానాలు పొందాలని చిల్లర చేష్టలు చేయకూడదని చెడు స్నేహాలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మంచి భవిష్యత్తును పోగొట్టుకోవద్దని హితవు పలికారు. తల్లిదండ్రులు పిల్లల ఆన్లైన్ కళాపాలను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ను కానీ పోలీస్ స్టేషన్ కానీ సంప్రదించాలన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓర్పుతో జవాబులు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో హెడ్మాస్టర్ మేరీ, సర్కిల్ ఆఫీస్ రైటర్ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పట్టణంలో నీటి సమస్య రానివ్వం

**మున్సిపల్ కమిషనర్ ప్రమీళ**

**మదనపల్లె, జూలై 24 ప్రభాతవార్త :**



పట్టణంలో ఎక్కడా నీటిఎద్దడి తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకొంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమీల తెలిపారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని 35 వార్డుల్లో ఎక్కడ నీటి సమస్య ఉన్నా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో కూడా ప్రజలకు మెరుగైన నీటి సరఫరాకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శివనారాయణ శర్మ, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాల సూచనల ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేసేందుకు గుత్తేదారులకు టెండర్ల ద్వారా ఆహ్వానించడం జరిగిందన్నారు. గత ఆరు రోజులుగా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లోని సంపులకు ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేయడం జరుగుతోందన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల మున్సిపల్ బోర్లలో నీటి శాతం తగ్గడం జరిగిందన్నారు. పలు బోర్లను డీపినింగ్ చేయించి అదనంగా పైపులను అమర్చడం జరిగిందన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో కొత్తబోర్లను కూడా డ్రిల్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎవరూ నీటి ఎద్దడితో ఇబ్బంది పడకుండా ముందస్తుగానే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేసేందుకు ట్యాంకర్ల యజమానులతో సమావేశం నిర్వహించి చెప్పడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు కూడా నీటి సరఫరా విషయంలో సహకరించాలని ఆమె కోరారు.

## తల్లిదండ్రుల. ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం




**రాయచోటి టౌన్ జూలై 24 ప్రభాతవార్త**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో. సిబ్యాల గ్రామం అభివృద్ధి. అన్నమయ్య జిల్లా చిట్యాల జిల్లాపరిషత్.పాఠశాలలో. మెగాపిటియం 4.0. తల్లిదండ్రులు. ఉపాధ్యాయుల. ఆత్మీయ సమావేశంలో రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. మెగా టీచర్స్ మీట్ అనేది విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు.అద్భుతమైన ఆలోచనకు నాంది పలికారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తల్లికి వందనం పేరుతో. విద్యార్థులకు. 13వేల రూపాయలు ఇవ్వడం. చాలా శుభసూచకమని. ఆ డబ్బులను వారి తల్లిదండ్రులు. విద్య అవసరాలకు వాడుకోవాలని.పిల్లల విషయంలో తల్లిదండ్రుల బాధ్యత చాలా బాధ్యతగా వ్యవహరించాలని. కూటమి ప్రభుత్వం.ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని అన్నారు. ఆయనతోపాటు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముచ్చుకోన చెరువుకు నీటిని విడుదల చేయాలి



**వేంపల్లె జూలై 24 ప్రభాతవార్త**

ముచ్చుకోన చెరువుకు కృష్ణా జలాలు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత కోరారు. శుక్రవారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ తో కలిసి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేంపల్లె మండలంలోని నెలవరం తాండా ప్రాంతంలో రైతులు అనేక సార్లు బోర్లు వేసినప్పటికీ నీళ్లు పడని దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతానికి ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశాలు కూడా లేవన్నారు. దీంతో ఆ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ విషయంపై అధికారులు దృష్టి సారించి కృష్ణా జలాలను ముచ్చుకోన చెరువుకు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత రంగారెడ్డి, ఎర్రబోయిన రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**ప్రొద్దుటూరు అర్బన్ జూలై 24 ప్రభాతవార్త**

స్థానిక నడింపల్లె మున్సిపల్ హైస్కూల్ నందు శుక్రవారం మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రోటరీ క్లబ్ ప్రొద్దుటూరు అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులకు భోజనానికి సంబంధించి ఆర్థిక సహాయము చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. తల్లిదండ్రులకు నిర్వహించిన ఆటపాటల పోటీలకు ప్రధాన బహుమతులుగా వెయ్యి రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అల్తాఫ్, ఉపాధ్యాయుడు మోహన్ రెడ్డి, వార్డెన్ నాగరాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు రోటరీ క్లబ్ సభ్యులైన సూర్యనారాయణ రెడ్డి, రామ కృష్ణ,రమణ చారి, వైస్ ప్రెసిడెంట్ రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ఫౌండేషన్ చేయూత

**బద్వేలు, జూలై 24 , ప్రభాత వార్త**

నియోజకవర్గంలోని గోపవరం మండలం శీలంవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మెగా తల్లిదండ్రులఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా ఆర్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుగుంట రవిశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి చేయూత అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాల ద్వారా సహకారం అందిస్తోందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలకు అండగా నిలిచి వాటి అభివృద్ధికి సహకరించాలని కోరారు. మెగా పేరెంట్‌టీచర్ సమావేశం సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.



## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

**సుండుపల్లి, జూలై 24,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాల సుండుపల్లి నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ మెగా పిటిఏం 4.0 కార్యక్రమంను రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మహేష్ నాయుడు పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ మెంబర్ రెడ్డి రాణి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ నాయుడు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు,బోధన విధానంపై ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా శిగిలీ వంటి కార్యక్రమాలు పాఠశాలలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య మరింత సత్సంబంధాలు పెంపొందించడానికి దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షకీరా బేగం,జనసేన నాయకుడు రామా శ్రీనివాస్ పేరెంట్స్ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జీవో 396ను ఉపసంహరించుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాషా**

**ప్రొద్దుటూరు జూలై 24 ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న దస్తావేజు లేఖర్ల జీవితాలకు విఘాతం కలిగించే 396 జీవోను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాషా డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా స్టాంపు రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెండవు నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా స్టాంప్ రైటర్ల సమస్యలను తెలుసుకుని వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్న స్టాంపు రైటర్లను తొలగించి వారి స్థానంలో ఫ్రంట్ ఆఫీసు వ్యవస్థను ఏర్పాటు చేయడం దురదృష్టకరమన్నారు. స్టాంపు రైటర్లు కేవలం పత్రాలు రాసే వ్యక్తులు మాత్రమే కాదని దశాబ్దాల అనుభవంతో ప్రతి డాక్యుమెంట్ను చట్టబద్ధంగా భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా రూపొందించే నిపుణులని ఆయన అభిప్రాయపడ్డారు. అలాంటి బాధ్యతలను అనుభవం లేని వ్యక్తులకు అప్పగించడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమన్నారు ఇటీవల స్టాంప్ రైటర్స్ సంఘం నాయకులను చర్చలకు పిలిచి వారిపై ఒత్తిడి చర్చి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయించాలని బెదిరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఇర్ఫాన్ భాష ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం భవిష్యత్తులో సాధారణ ప్రజలపై అధిక భారం పడే అవకాశం ఉందని డాక్యుమెంట్లలో తప్పులు జరిగితే ప్రజలు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని దానివల్ల అదనపు ఖర్చులు భరించాల్సి ఉంటుందన్నారు అంతే కాకుండా అధికారులు అధీనంలో జరిగే వ్యవస్థలో రాజకీయ వివక్షకు కూడా అవకాశం ఉంటుందని ప్రజలకు సమానమైన సేవలు అందకపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో 396 ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్టాంప్ రైటర్స్ మరియు వెండర్స్ పాల్గొన్నారు.



**విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికి**

## ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**పులివెందుల, జూలై 24 , ప్రభాతవార్త :**

విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ (మెగా పిటిఎం) 4.0 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి పాఠశాలను సందర్శించి పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, బోధనా విధానం తదితర అంశాలపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో చర్చించారు. పిల్లలపై చదువు విషయంలో తల్లిదండ్రులు అధిక ఒత్తిడి తీసుకురా వద్దని, వారికి ఇష్టం లేని కోర్సుల్లో బలవంతంగా చేర్పించవద్దని సూచించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ హామీ మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా"ప్రైవేట్ విద్య వద్దు.. ప్రభుత్వ విద్య ముద్దు" అంటూ విద్యార్థు లు, తల్లిదండ్రుల తో కలిసి బీటెక్ రవి నినాదాలు చేయించారు. ఈ కార్యక్ర మంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి, సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పులివెందుల మండల టీడీపీ అధ్యక్షుడు మర్తల జగన్‌మోహన్‌రెడ్డి, పుష్పానాథ్‌రెడ్డి, పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్‌రెడ్డి, యర్రబల్లె సింగిల్ విండో అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, యోగానందరెడ్డి, జయరామిరెడ్డి, బాబురెడ్డి తదితర కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న బిటెక్ రవి